ప్రభాత
PRABHATA SURYA
సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 12 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 65
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

**హైదరాబాద్ :** హెచ్‌సీఏ వ్యవహారంపై ఈడీ దృష్టి సారించింది. హెచ్‌సీఏలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది. సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేయనుంది. కాగా.. హెచ్‌సీఏ స్కామ్‌పై ఓవైపు సీఐడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే ఈ స్కామ్‌కు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెజర్ శ్రీనివాస్‌రావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్బబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్ చర్లపల్లి జైలులో ఉండగా.. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత చంచల్‌గూడా మహిళా జైలులో ఉన్నారు. హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# కోటాకు కాపు కాద్దాం!



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సీఎం రేవంత్
- కోర్టుల్లో కేసులు పడకుండా చూడండి
- సామాజిక సామరస్యం దెబ్బతినకుండా చూడాలి
- బీసీ సంఘాలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- హైకోర్టు, సుప్రీంలో కేవియట్లు వేయాలి: ఆర్.కృష్ణయ్య

**సూర్య న్యూస్ హైదరాబాద్**

రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ప్రజలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేంతవరకు అందరం కలిసి కాపలా కాద్దామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. 'మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. మా పక్షం నుంచి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటాం. ఏం జరుగుతుందనేది గమనిస్తూనే ఉంటాం. మీరు కూడా కాపలా కాయాలి. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసుకోవాలి'అని బీసీ సంఘాల నేతలతో సీఎం అన్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీచేయాలని మంత్రివర్గం నిర్ణయించిన నేపథ్యంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో పలు బీసీ సంఘాల నేతలు శుక్రవారం - మిగతా2లో



## ఫోర్త్‌సిటీ - అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే!

- డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం పోర్టుకు నూతన రైలు మార్గం
- రవాణా ఆధారిత అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ ఆలోచన
- ఏపీ ఉన్నతాధికారులతో సంప్రదింపులు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

రవాణా ఆధారిత అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆలోచనలు చేస్తోంది. నూతన ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్టు–పోర్టు రైలు మార్గాల నిర్మాణంతో ఎగుమతులు, దిగుమతుల్ని సులభతరం చేయవచ్చని భావిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి - మిగతా2లో



## ఎన్నికల హైజాక్‌కు బీజేపీ కుట్ర

- మహారాష్ట్రలో చేసినట్లే బిహార్‌లో చేయాలనుకుంటున్నారు
- మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడి అధికారంలోకి వచ్చింది
- బిహార్‌లో ఆ పార్టీ ఆటలు సాగనివ్వబోం
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజం



## గతి తప్పిన వాతావరణం

- గత నెలలో అసాధారణ పరిణామాలు
- హిమాలయాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు
- మధ్య భారతదేశంలో సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు
- కాలుష్యం, వాతావరణ మార్పులతో పెనుముప్పు

## వర్షం లోటు..సాగు తడబాటు!



- సాగు ముందుకు సాగక ఆందోళనలో రైతాంగం
- రాష్ట్రవ్యాప్తంగా ఈ సమయానికి సగటున 185 సెం.మీ. వర్షం కురవాల్సి ఉండగా 165 సెంటీమీటర్లే నమోదు
- ఏకంగా 20 సెం.మీ. లోటు వర్షపాతంతో సాగుకు ఇబ్బందులు
- ఈ సీజన్‌లో పంటల సాగు అంచనా 1.32 కోట్ల ఎకరాలు



## భాజపా అధ్యక్ష పదవి నుంచి రామచందర్‌రావును తొలగించాలి

- రోహిత్ వేముల ఆత్మహత్యకు ఆయనే కారణం
- ఆ పార్టీ నాయకత్వం దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్
- కర్ణాటక తరహాలో ఇక్కడ పవర్ షేరింగ్ వివాదం లేదని వ్యాఖ్య

**సూర్య న్యూస్ హైదరాబాద్**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) పీహెచ్‌డీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్‌రావే కారణమని.. ఆయనను రాష్ట్ర భాజపా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల విద్యార్థిని వేధించి ఆత్మహత్యకు ఉసిగొల్పిన వ్యక్తికి పదవి కట్టబెట్టినందుకు భాజపా నాయకత్వం దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. భట్టి శుక్రవారం ఇక్కడ ఏఐసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ రాజేంద్రపాల్ గౌతంతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఈ ఘటన గురించి అప్పటి సీఎం కేసీఆర్ - మిగతా2లో




## రాష్ట్రంలో అణు విద్యుత్ ప్లాంట్లు!

- ఇతర రాష్ట్రాల్లో వీటి పనితీరుపై అధ్యయనానికి సీఎం ఆదేశం
- ప్లాంట్ల ఏర్పాటు, ఖర్చు, ఉత్పత్తి, ధరలు పరిశీలించాలని సూచన
- 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసే యోచన

# సీఎంకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టాలి

- ప్రాజెక్టులపై ఆధారాలతో వచ్చి మాట్లాడతాం: హరీశ్‌రావు
- నదీ జలాలపై సీఎంది 'కవర్ పాయింట్ ప్రజెంటేషన్'
- కేబినెట్ నిర్ణయాలు,నోట్ అడిగితే ఇవ్వడం లేదు
- కమిషన్‌కు ఇచ్చిన వివరాలు మాకెందుకు ఇవ్వరు?
- కాళేశ్వరంపై ఘోష్ కమిషన్‌కు అదనపు వివరాలు అందజేత



**సూర్య న్యూస్ హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర చర్చకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుచేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సవాల్ చేశారు. తాము పూర్తి సమాచారంతో వచ్చి అసెంబ్లీలో మాట్లాడుతామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశాల్లో ఆరుసార్లు నిర్ణయాలు జరిగాయని, శాసనసభలో మూడుమార్లు ఆమోదం పొందాయని తెలిపారు. కేబినెట్, అసెంబ్లీ సమావేశాల తేదీలు, అందులో జరిగిన చర్చ, ఇతర అంశాల వివరాలను కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న 'పీసీ ఘోష్ కమిషన్'కు అందజేసినట్లు చెప్పారు. కేబినెట్ నిర్ణయాల కంటే శాసనసభ ఆమోదం మరింత ఉత్తమం అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు సి.లక్ష్మారెడ్డి, స్యుదీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి శుక్రవారం ఉదయం 11 గంటలకు పీసీ ఘోష్ - మిగతా2లో

## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మారుస్తాం



### మూడు జిల్లాల్లో ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు
### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నరలో రూ.50వేల కోట్లకుపైగా పెట్టుబడులు ఆకర్షించగలిగామని చెప్పారు. కొత్తగా 60వేల మందికి ఉపాధి లభించిందన్నారు. శుక్రవారం హైదరాబాద్ మాదాపూర్‌లో 'ఫార్మా టెక్ ఇన్నోవేటివ్ కాంక్లేవ్' పేరిట ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. 2024–25లో రూ.66వేల కోట్ల విలువైన లైఫ్ సైన్సెస్ ఉత్పత్తులను తెలంగాణ ఎగుమతి చేసిందన్నారు. ప్రపంచా నికి కావాల్సిన మూడింట ఒక వంతు వ్యాక్సిన్లను అందిస్తూ హైదరాబాద్ 'వ్యాక్సిన్ రాజధాని'గా గుర్తింపు పొందిందని చెప్పారు. లైఫ్ సైన్సెస్ రంగంలో గ్రామీణ, సెమీ–అర్బన్ ప్రాంతాల్లో - మిగతా2లో

# ఫోర్త్‌సిటీ - అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే!

-మొదటిపేజీ తరువాయి
ఏపీలోని అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. అదేవిధంగా హైదరాబాద్ శివారులో నిర్మించాలని భావిస్తున్న డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం పోర్టువరకు కొత్త రైలు మార్గానికి యోచిస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆ రాష్ట్ర సీఎస్, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో ఇటీవల చర్చించారు.

**ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతరంగా**

ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర హోంశాఖ కొద్దివారాల క్రితం నిర్వహించిన సమావేశంలో అమరావతి–హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్–విజయవాడ మధ్య ప్రస్తుతం 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే హైదరాబాద్ నుంచి కాకుండా.. హైదరాబాద్‌కు ఫ్యూచర్‌సిటీగా అభివృద్ధి చేసే ఫోర్త్‌సిటీ నుంచి ఉంటే బాగుంటుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో తమ ఆలోచనను ఏపీ ప్రభుత్వంతో పంచుకుంది. 'అమరావతి–ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే.. విజయవాడ–హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి అది సమాంతర రోడ్డు అవుతుంది. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటుగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుంది. మధ్యలో ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఎక్కువ ఉంటుంది' అని తెలంగాణ ఉన్నతాధికారులు, ఏపీ ఉన్నతాధికారులకు



వివరించినట్లు సమాచారం. ఏపీ స్పందనకు రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. దాన్ని బట్టి ఎక్స్‌ప్రెస్ హైవే ఎలైన్‌మెంట్‌పై స్పష్టత వస్తుంది.

**హైవే, రైలు మార్గం పక్కపక్కనే!**

రాష్ట్రంలో తీరప్రాంతం లేకపోవడంతో నౌకాశ్రయాలు లేవు. బియ్యం, సిమెంటు, చమురు, ఎరువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. దీంతో అమరావతి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ హైవేకు హైదరాబాద్ శివారులో ఏర్పాటుచేసే జంక్షన్ వద్ద డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఆ డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం నౌకాశ్రయం వరకు కొత్త రైలు మార్గం నిర్మించేలా కసరత్తు చేస్తోంది. నౌకాశ్రయం తరహాలో డ్రైపోర్టులో కంటెయినర్ యార్డులు, కార్గో నిర్వహణ వంటి కార్యకలాపాలు సాగుతాయి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేకి సమీపం నుంచి డ్రైపోర్టు–మచిలీపట్నం నూతన రైలు మార్గం ఉండేలా తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

# కోటాకు కాపు కాద్దాం!

-మొదటిపేజీ తరువాయి
జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారితో సీఎం దాదాపు 45 నిమిషాలపాటు పలు అంశాలపై చర్చించినట్టు తెలిసింది. ముఖ్యంగా ఆర్డినెన్స్ అనంతరం అటు రాష్ట్ర ప్రభుత్వం పరంగా, ఇటు న్యాయపరంగా చిక్కులు రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. రిజర్వేషన్లను సాధించుకునేంత వరకు బీసీ వర్గాలు సమన్వయంతో ఉండాలని, సామాజిక సామరస్యం దెబ్బతినకుండా చూసుకోవాలని సీఎం సూచించినట్టు సమాచారం. న్యాయస్థానాల్లో కేసులు పడకుండా చూడాలని, ఒకవేళ ఎవరైనా కేసులు వేసినా వాటి ప్రభావంతో నష్టం జరగకుండా ఇటు హైకోర్టులోనూ, అటు సుప్రీంకోర్టులోనూ కేవియట్ పిటిషన్లు వేయాలని సీఎంను ఆర్.కృష్ణయ్య కోరినట్లు తెలిసింది.

**కోర్టుకెళ్లినా గెలిచేది బీసీలే: ఆర్.కృష్ణయ్య**

సీఎం రేవంత్‌ను కలిసిన అనంతరం ఆర్.కృష్ణయ్య 'సాక్షి'తో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధమైన వాటా 75 ఏళ్ల తర్వాత బీసీలకు అందుతోందని.. దీనికి ఎవరూ అడ్డుపడొద్దని విజ్ఞప్తి చేశారు. 'బీసీల జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అసెంబ్లీలో బిల్లు పాసైనందున చట్టబద్ధత వచ్చింది. అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్‌ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఎవరైనా కోర్టుల్లో కేసులు వేసినా గెలిచేది బీసీలే. కానీ ఎవరినీ కేసులు వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒకవేళ ఎవరైనా



కేసులు వేసినా కోర్టుల్లో పోరాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంచి న్యాయవాదులను పెట్టాలి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కేసులు వేసేందుకు పార్టీల పరంగా ఎవరైనా ప్రోత్సహించినట్టు తెలిస్తే వారిని బయటకు లాగుతాం. బీసీ ప్రజల కోర్టులో నిలబెట్టి ఆ పార్టీల భరతం పడతాం'అని హెచ్చరించారు. సీఎం రేవంత్‌ను కలిసిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులున్నారు. అంతకుముందు బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. మంత్రివర్గ నిర్ణయం బీసీల పోరాట విజయమని పేర్కొన్నారు.


# సీఎంకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి
కమిషన్‌ను కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అదనపు సమాచారాన్ని హరీశ్‌రావు అందజేశారు. అనంతరం బీఆర్‌కే భవన్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'కమిషన్‌కు మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందజేశాం. ఈ అంశానికి సంబంధించిన డాక్యుమెంట్లు ప్రభుత్వం వద్ద ఉన్నందున గతంలో తీసుకున్న కేబినెట్ నిర్ణయాలు, కేబినెట్ నోట్ తదితర సమాచారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జీఏడీ, నీటిపారుదల శాఖ కార్యదర్శులకు లేఖలు రాసినా స్పందన లేదు.

దీంతో మాకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నోట్ అందజేశాం. ప్రభుత్వం వద్ద పూర్తి వివరాలు ఉన్నా కమిషన్‌కు అందజేసిన సమాచారం మాకు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలు ఇస్తోందని మాకు అనుమానాలు ఉన్నాయి'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

**సీఎంది కవర్ పాయింట్ ప్రజెంటేషన్..**

సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్ వేదికగా 50 ఏండ్ల ద్రోహ చరిత్రపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు. అది 'కవర్ పాయింట్ ప్రజెంటేషన్'. కృష్ణా నదీ జలాల్లో గత ప్రభుత్వం 299:512 నిష్పత్తిలో వినియోగానికి శాశ్వత ఒప్పందం చేసుకుని సంతకాలు పెట్టిందని రేవంత్ పదేపదే పచ్చి అబద్ధాలు చెప్తున్నారు.



ఉమ్మడి ఏపీలో జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి చేతగాని నాయకుల వల్లే తెలంగాణకు 299 టీఎంసీలు తాత్కాలికంగా కేటాయించారు. ఆ అన్యాయాన్ని సరిదిద్దేందుకు కేసీఆర్ కేంద్రంతో పోరాడి సెక్షన్ 3ని సాధించి 763 టీఎంసీల వాటా కోసం పోరాటానికి బాటలు వేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన వెంటనే 299 టీఎంసీలు చాలు అంటూ రేవంత్, ఉత్తమ్ సంతకాలు చేసి వచ్చారు. నదుల బేసిన్స్ గురించి బేసిక్స్ తెలియని సీఎం రేవంత్.. అహంకారం, వెటకారం వదిలి తెలంగాణకు ఉపకారం చేసే రీతిలో నడుచుకోవాలి. కాకతీయులు, నిజాం నవాబుల కాలంలో నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులను కూడా రేవంత్ కాంగ్రెస్ ఖాతాలో వేసి 54 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామని చెప్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో 48 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తే అంతకు మునుపు పదేళ్లలో కాంగ్రెస్ ఇచ్చింది ఆరు లక్షల ఎకరాలకు మాత్రమే'అని హరీశ్‌రావు వివరించారు.

**తమ్మిడిహెట్టిపైనా అబద్ధాలే..**

'తమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పినందునే మేడిగడ్డకు బరాజ్ మారిందని చెప్తున్నా సీఎం రేవంత్ పదేపదే అబద్ధాలు చెప్తున్నారు. జలాశయాల సామర్థ్యం, నీటి వినియోగం, ఆయకట్టు, పంపింగ్ సామర్థ్యం, భూసేకరణ పరిహారం పెరగడం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు పెరిగాయి. గత ఏడాది తెలంగాణ వాటాలో కేవలం 28 శాతం కృష్ణా జలాలను వాడుకుని, చంద్రబాబుకు గురుదక్షిణగా 65 టీఎంసీలు ఆంధ్రాకు మళ్లించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి అన్ని ఆధారాలతో వస్తాం. దమ్ముంటే సీఎం రేవంత్‌కు నచ్చిన తేదీల్లో అసెంబ్లీలో చర్చ పెట్టాలి. కానీ ఒక్కటే షరతు.. మైక్ కట్ చేసి అసెంబ్లీని వాయిదా వేసి పారిపోవద్దు'అని హరీశ్‌రావు సూచించారు. ప్రఖ్యాత ఇంజనీర్ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి సందర్భంగా హరీశ్‌రావు నివాళి అర్పించారు.

## భాజపా అధ్యక్ష పదవి నుంచి రామచందర్‌రావును తొలగించాలి

-మొదటిపేజీ తరువాయి
పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వం ఈ ఆత్మహత్య వెనకున్న కారణాలపై విచారణ ప్రక్రియను పునఃప్రారంభించబోతోందన్నారు. భవిష్యత్తులో ఏ దళిత, ఆదివాసీ విద్యార్థికీ ఇలాంటి పరిస్థితి ఎదురుకాకుండా రాహుల్‌గాంధీ సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం రోహిత్ వేముల చట్టం తీసుకురాబోతోందని వెల్లడించారు. "రోహిత్ ఆత్మహత్య.. భాజపా పాలనలో ఏం జరుగుతోందన్న విషయాన్ని దేశ ప్రజలంతా ఆలోచించుకొనేలా చేసింది. వర్సిటీలో వివక్షను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రోహిత్‌కు వ్యతిరేకంగా ఏబీవీపీకి చెందిన సుశీల్‌కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదుచేశారు. అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి రోహిత్‌ను వర్సిటీ నుంచి వెళ్లగొట్టేలాచేశారు. అది అంతిమంగా ఆయన ఆత్మహత్యకు దారితీసింది. ఆ ఘటన జరిగినప్పుడు రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు వచ్చి సామాజిక న్యాయానికి మద్దతుగా నిలబడ్డారు. అయితే, ఏబీవీపీ – అంబేడ్కర్ స్టూడెంట్ యూనియన్‌కు మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న భాజపా నాయకుడు రామచందర్‌రావు కొంతమంది గూండాలతో కలిసి హెచ్‌సీయూ ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత ఉప కులపతి, ఇతర అధికారులను కలిసి అంబేడ్కర్ స్టూడెంట్ యూనియన్‌పై చర్యలు తీసుకొనేలా ఒత్తిడి తీసుకొచ్చారు. అధికారులు ఆ విద్యార్థులపై చర్యలు తీసుకోవడం.. అంతిమంగా రోహిత్ వేముల ఆత్మహత్యకు దారితీసింది. అలాంటి వ్యక్తిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం ద్వారా భాజపా నాయకత్వం దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది. అలాగే రోహిత్ వేములకు వ్యతిరేకంగా ఫిర్యాదుచేసిన ఏబీవీపీ నాయకుడు సుశీల్‌కుమార్‌ని దిల్లీ వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించడం ద్వారా దళితులు, ఆదివాసీల అణచివేతకు పాల్పడినవారికి సముచిత గౌరవం ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చాటిచెప్పినట్లయింది. దళితులు, ఆదివాసీలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే వారిని వెంటాడుతోంది. రామచందర్‌రావు నియామకంపై భాజపా నాయకత్వం పునరాలోచించాలి" అని డిమాండ్ చేశారు.

**మాదంతా టీమ్‌వర్క్..**

కర్ణాటకలో అక్కడి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య జరుగుతున్న అధికార మార్పిడి లాంటి వివాదం తెలంగాణలో లేదని భట్టి విక్రమార్క తెలిపారు. ఆయన శుక్రవారం సాయంత్రం ఇక్కడి తెలంగాణ భవన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ మేరకు స్పందించారు. రాష్ట్రంలో పార్టీ నేతలంతా టీమ్‌వర్క్ చేసుకుంటూ వెళు తున్నామన్నారు. తెలంగాణలో భాజపా అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేసుకుంటూ వస్తోందన్నారు. రుణమాఫీ చేశామని.. రైతుభరోసా, పేదలకు సన్నబియ్యం, ఉచిత విద్యుత్తు, రూ.500కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఫోర్త్‌సిటీ పనులు ప్రారంభమయ్యాయని.. మూసీ సుందరీకరణ కూడా ఈ ఐదేళ్లలోనే పూర్తవుతుందని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ఖర్గే, కేసీ వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తంచేసినట్లు చెప్పారు. కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి కార్యాచరణ మొదలుపెడుతుందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కోర్టు కేసులు అడ్డొస్తాయనుకోవడం లేదని.. సరైన ప్రాతిపదిక ఉంటే 50 శాతానికి మించి పెంచుకోవచ్చని ఇది వరకు కోర్టులు చెప్పాయని స్పష్టంచేశారు.

## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి
5 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఇందుకు రూ.లక్ష కోట్లతో దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాన్ని అమలు చేయబోతున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయాలు సేకరించి వికారాబాద్, నల్గొండ, మెదక్‌లో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

**త్వరలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ..**

లైఫ్ సైన్సెస్ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే 'లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ రంగంలో 'తెలంగాణ' బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రత్యేకంగా 'తెలంగాణ కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ'కి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ రంగాన్ని పరిశ్రమలు లేదా ఆర్ అండ్ డీ సెంటర్లకే పరిమితం చేయడం లేదు.. సాంకేతికత మేళవింపుతో ప్రజలకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లను ముందే గుర్తించేందుకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించామని చెప్పారు. సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, వైద్య కళాశాలలకు విస్తరించేందుకు సత్వర ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## రాష్ట్రంలో అణు విద్యుత్ ప్లాంట్లు!

హైదరాబాద్

రాష్ట్రంలో అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. కనీసం 4 వేల మెగావాట్ల కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఇటీవల దీనిపై సమీక్ష నిర్వహించింది. అణు ఇంధన ఉత్పత్తికి గల అవకాశాలపై అధికారుల నుంచి నివేదిక కోరింది. ఇతర రాష్ట్రాల్లో వీటి ఏర్పాటు, అయిన ఖర్చు, పనితీరు, విద్యుత్ ఉత్పత్తి ధరలను పరిశీలించాలని వారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో విద్యుత్ ఉన్నతాధికారులు దీనిపై దృష్టి పెట్టారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ త్వరలో నిపుణులతో సంప్రదింపులు జరపాలని యోచిస్తున్నారు. ఇందుకోసం అవసరమైతే నిపుణులతో కూడిన కన్సల్టెన్సీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 2047 నాటికి దేశవ్యాప్తంగా లక్ష మెగావాట్ల అణు ఇంధన ఉత్పత్తి జరగాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు పెంచింది. మరోవైపు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో అణు ఇంధన ఉత్పత్తికి వనరులున్నాయని అధికారులు చెబుతున్నారు. దేశంలోనే అతిపెద్ద భారజల ఉత్పత్తి కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఉంది. ఇక్కడి నుంచి భారజలం దేశంలోని అన్ని అణు విద్యుత్ కేంద్రాలకూ అందుతోంది. సహజ యురేనియంను ఉపయోగించే అణు రియాక్టర్లలో శీతలీకరణకు (కూలెంట్‌గా) దీనిని ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే వనరులను ఇక్కడే వినియోగించుకోవచ్చని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయితే అణు విద్యుత్ ప్లాంట్ల మంజూరు, స్థాపన, ఉత్పత్తి వినియోగం మొత్తం కేంద్ర ప్రభుత్వ న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉండటం గమనార్హం.

**కర్బన ఉద్గారాలకు చెక్!**

ప్రస్తుతం 14 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. థర్మల్, జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి జరుగుతోంది. అయితే థర్మల్‌కు అవసరమైన బొగ్గుకు ఇబ్బందులున్నాయి. యాదాద్రి థర్మల్ ప్లాంటుకు వచ్చే ఫిబ్రవరికి 50 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం. ఇంత మొత్తం సింగరేణి అందించే పరిస్థితి కన్పించడం లేదు. మరోవైపు బొగ్గు మండించడం వల్ల వచ్చే కర్బన ఉద్గారాలు సమస్యగా మారుతున్నాయి. దీంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టారు. థర్మల్ విద్యుత్ యూనిట్ సగటున రూ.4 వరకు ఉండగా, సోలార్ విద్యుత్ యూనిట్ రూ.2.15కు లభిస్తోంది. కానీ సాయంత్రం, రాత్రి వేళల్లో బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొంటే యూనిట్ రూ.9 వెచ్చించి కొనాల్సి వస్తోంది. జలవిద్యుత్ చవక అయినా అది పరిమితంగానే ఉంది. కాగా వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్ మరో 9 వేల మెగావాట్లకు పెరిగే వీలుంది. దీంతో అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అణు విద్యుత్ ప్లాంట్లు 90 శాతం ప్రాజెక్టు లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) ఇస్తున్నాయి.

# ఎన్నికల హైజాక్‌కు బీజేపీ కుట్ర

**భువనేశ్వర్**

గత ఏడాది మహారాష్ట్రలో చేసినట్లుగానే ఈసారి బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలను హైజాక్ చేయడానికి బీజేపీ కుట్రలు సాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల సంఘం ఎన్నికల విధులు పక్కనపెట్టి కేవలం బీజేపీ ప్రయోజనాల కోసం పని చేస్తోందని మండిపడ్డారు. శుక్రవారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. బిహార్ శాసనసభ ఎన్నికలను కబ్జా చేయకుండా బీజేపీని అడ్డుకోవాలని విపక్ష 'ఇండియా' కూటమి నిర్ణయించినట్లు చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడి అధికారంలోకి వచ్చిందని, బిహార్‌లో ఆ పార్టీ ఆటలు సాగనివ్వబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలో ఎన్నికల ముందు కొత్తగా కోటి మంది ఓటర్లను ఎందుకు చేర్పించారో చెప్పాలని డిమాండ్ చేస్తే ఎన్నికల సంఘం సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు.

**బడా బాబుల సేవలో మోదీ సర్కారు**

భారత రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోందని రాహుల్



గాంధీ ధ్వజమెత్తారు. కేవలం ఐదారుగురు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందని, పేదలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆక్షేపించారు. ఈ దేశం కేవలం అదానీ, అంబానీ లేదా బిలియనీర్లకే చెందుతుందని రాజ్యాంగంలో ఎక్కడా రాసిపెట్టి లేదని స్పష్టంచేశారు. పేదలను కొట్టి పెద్దలకు పెట్టడమే మోదీ సర్కారు విధానంగా మారిపోయిందని దుయ్యబట్టారు.

ఒడిశాలోని పూరీలో అదానీ కుటుంబం కోసం జగన్నాథ రథయాత్ర మధ్యలో నిలిపేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒడిశాలో వనరులను బడా కంపెనీలకు ఇష్టానుసారంగా కట్టబెడుతున్నారని చెప్పారు. జల్, జంగిల్, జమీన్(నీరు, అడవులు, భూమి) గిరిజనులకే చెందాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల సర్వం కోల్పోతున్న బాధితులకు అండగా ఉంటామని, వారి తరఫున పోరాటం సాగిస్తామని హామీ ఇచ్చారు.

**లౌకికవాదం, సామ్యవాదం**

తొలగించే కుట్ర: ఖర్గే రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాదం అనే పదాలు తొలగించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలనలో గిరిజనులు, దళితులు, మహిళలు, యువతకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

# గతి తప్పిన వాతావరణం

**న్యూఢిల్లీ**

దేశంలో సాధారణం కంటే భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత నెలలో ఈ పరిణామం స్పష్టంగా కనిపించినట్లు వాతావరణ నిపుణులు తెలిపారు. చల్లగా ఉండే హిమాలయ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా, వేడిగా ఉండే మధ్య భారతదేశంలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గత 30 ఏళ్ల సగటు ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకొని, ఈ అంశం నిగ్గుతేల్చారు. 'వాటర్ టవర్ ఆఫ్ ఆసియా'గా భావించే హిమాలయాలు వేగంగా వేడెక్కుతున్నాయి. హిమానీనదాలు కరిగిపోతున్నాయి. మంచు చరియలు విరిగిపడుతున్నాయి. మొత్తంగా వాతావరణమే గతి తప్పుతోంది. ఎడారి రాష్ట్రమైన రాజస్తాన్ రాజధాని జైపూర్‌లో గత నెలలో 30 ఏళ్ల సగటు ఉష్ణోగ్రత కంటే 2 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యింది. అలాగే 78 మిల్లీమీటర్ల అధిక వర్షపాతం రికార్డయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలోనూ సాధారణం కంటే 1.3 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రత నమోదు కాగా, 36 మిల్లీమీటర్ల అధిక వర్షం కురిసింది. హిమాలయాల్లో భాగమైన సిమ్లాలో 0.6 డిగ్రీల అధిక ఉష్ణోగ్రత, 186 మిల్లీమీటర్ల అధిక వర్షపాతం నమోదయ్యాయి. జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. ఇక్కడ ఏకంగా 2.6 డిగ్రీల అధిక ఉష్ణోగ్రత, 55 మిల్లీమీటర్ల అధిక వర్షపాతం రికార్డు కావడం గమనార్హం.

**ఎందుకీ పరిస్థితి?**

వాతావరణం గతి తప్పడానికి కాలుష్యం, వాతావరణ మార్పులే ప్రధాన కారణం అని చెప్పొచ్చు. హిమాలయాలు వేగంగా కరిగిపోతే దిగువ ప్రాంతాలకు పెనుముప్పు తప్పదు. వరదలు ముంచెత్తుతాయి. ఆస్తి



నష్టం, ప్రాణనష్టం సంభవిస్తుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ ఈ ముప్పు కూడా అదే స్థాయిలో పెరిగిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హిమాలయాలు, టిబెట్ పీఠభూమిలో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. 2015 నుంచి 2024 దాకా హిమాలయాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలే రికార్డయ్యాయి. 2016 నుంచి ఈ పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. 2024లో 19.99 డిగ్రీల వార్షిక సగటు ఉష్ణోగ్రత నమోదు కాగా, ఇది సాధారణం కంటే 0.77 డిగ్రీలు అధికం. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం చూస్తే.. 1901 నుంచి 2020 దాకా ఇండియాలో సగటు ఉష్ణోగ్రత 0.62 డిగ్రీలు పెరిగింది. గరిష్ట ఉష్ణోగ్రత 0.99 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 0.24 డిగ్రీలు పెరిగాయి. అడవులను నరికివేయడం, పట్టణీకరణ, శిలాజ ఇంధనాల వాడకం ఇలాగే పెరిగిపోతే రానున్న రోజుల్లో పరిస్థితి మరింత భయానకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# వర్షం లోటు..సాగు తడబాటు!

పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు.. ఈ ఏడాది వ్యవసాయానికి తగ్గట్టుగా వర్షాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నం. నాతో పాటు చాలామంది రైతులు అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేసి పత్తి పంట వేశారు. కానీ వర్షాలు సరిగా లేకపోవడంతో విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేదు. నేను మూడున్నర ఎకరాల్లో రెండుసార్లు గింజలు పెడితే ఎకరన్నరలోనే ఓ తీరుగా మొలిచినయ్. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. %-% మురావత్ రాంసింగ్, లోక్యతండా, వేలేరు మండలం, హనుమకొండ జిల్లా

ఈ వానాకాలం సీజన్‌లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో రైతాంగం సతమతమవుతోంది. ముఖ్యంగా జూలైలో పది రోజులు దాటినా ఇప్పటివరకు సరైన వర్షాలు లేకపోవడం వారిని ఆందోళనకు గురిచేస్తోంది. మేలో వర్షాలు కురవడంతో మురిసిపోయిన రైతాంగం.. గతేడాదిలా ఈసారి కూడా సాగు సాఫీగా సాగుతుందని భావించారు. కానీ వానాకాలం సీజన్ ముగింపు దశకు చేరుకున్నా ఇంకా లోటు వర్షపాతమే ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా 42.48 శాతం విస్తీర్ణంలోనే పంటల సాగు జరిగింది.

ఈ సీజన్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అంచనా వేయగా, ఇప్పటివరకు కేవలం 56,26,243 (42.48 శాతం) ఎకరాల్లోనే రైతులు వివిధ పంటలు వేశారు. అయితే సరైన వర్షాలు లేక విత్తనాలు మొలకెత్తకపోవడం, మొలకలు ఎండిపోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పెట్టుబడి సైతం దక్కే పరిస్థితి లేదంటూ వాపోతున్నారు.

**లోటు వర్షపాతంతో కష్టకాలం**

గత సీజన్‌లో ఈ సమయానికి రాష్ట్ర సగటు వర్షపాతం 191.90 సె.మీ.లు ఉండాల్సి ఉండగా..అంతకు మించి 224.90 సె.మీ.లు నమోదు అయ్యింది. అయితే ఈ సీజన్‌లో మాత్రం అతి తక్కువగా కేవలం 165.5



సె.మీ.లే నమోదు కావడం గమనార్హం. గత సీజన్‌లో కరీంనగర్, ములుగు, ఖమ్మం, బి.కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో 20 నుంచి 59 శాతం అధిక వర్షపాతం నమోదైంది. నారాయణపేట, వనపర్తి, జోగుళాంబ గద్వాలలలో 60 శాతానికి పైగా (లార్జ్ ఎక్సెస్) వర్షం పడగా, 21 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.

అయితే ఈసారి మంచిర్యాల, పెద్దపల్లి, సంగారెడ్డి, జేఎస్ భూపాలపల్లి, జనగామ, మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ, సూర్యాపేట, యాదగిరి భువనగిరి, హైదరాబాద్ జిల్లాల్లో 20 నుంచి 59 శాతం లోటు వర్షాపాతం ఉంది. తక్కిన 23 జిల్లాల్లో 19 శాతం వరకు లోటు వర్షం ఉంది. ఈ నేపథ్యంలోనే సాగు నెమ్మదించిందని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు.

**ఒక్క ఆదిలాబాద్‌లోనే 95% మించి సాగు**

ఈ వానాకాలంలో ఆదిలాబాద్ జిల్లాలో సాగు అంచనా 5,77,255 ఎకరాలు అయితే 5,51,573 (95.55 శాతం) ఎకరాల్లో రైతులు పంటలు వేశారు. అంటే ఆదిలాబాద్‌లో దాదాపు అంచనాలకు తగినట్టుగా సాగు జరిగిందన్న మాట. ఆ తర్వాతి స్థానాల్లో కేబీ ఆసిఫాబాద్ (76.33 శాతం), సంగారెడ్డి (66.81 శాతం), నిజామాబాద్ (65.36 శాతం), బి.కొత్తగూడెం (61.85 శాతం) జిల్లాలు ఉన్నాయి. ఇక అతి తక్కువ విస్తీర్ణంలో సాగైన జిల్లాల్లో వనపర్తి 2,46,582 ఎకరాలకు గాను 17,879 (7.25 శాతం) ఎకరాల్లో సాగుతో మొదటి స్థానంలో ఉంది.

ఇక సూర్యాపేటలో 5,81,915 ఎకరాలకు 44,195 (7.59 శాతం) ఎకరాలలో, మెదక్‌లో 3,37,641 ఎకరాలకు 32,789 (9.71 శాతం) ఎకరాలలో, ఎం.మల్కాజిగిరిలో 23,430 ఎకరాలకు గాను 2,583 (11.02 శాతం) ఎకరాల్లో, ములుగులో 1,26,973 ఎకరాలకు 19,877 (15.65 శాతం) ఎకరాల్లో పంటలు వేశారు. కాగా ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతులు పత్తి పంటపైనే ఆసక్తి చూపారు. పత్తి సాగు అంచనా 48,93,016 ఎకరాలకు గాను 36,30,988 (74.21 శాతం) ఎకరాలలో సాగయ్యింది. వరిసాగు అంచనా 62,47,868 ఎకరాలకు గాను కేవలం 5,01,129 (8.02 శాతం) ఎకరాల్లోనే సాగయ్యింది. వర్షాలు లేకపోవడం వరిసాగుపై తీవ్రంగా ప్రభావం చూపించింది.

**ప్రత్యామ్నాయంగా తృణ ధాన్యాలు, ఆహారేతర పంటలు...**

వర్షాభావం, ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం ఈసారి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపింది. ముఖ్యంగా ప్రధాన తృణ ధాన్యాలు (మిల్లెట్స్), ఆహారేతర పంటలపై దృష్టి పెట్టినట్లు సాగు విస్తీర్ణాన్ని బట్టి అవగతమవుతోంది. మేజర్ మిల్లెట్స్ (జొన్న, మొక్కజొన్న, రాగులు) 5,73,643 ఎకరాల్లో సాగవచ్చని అంచనా వేయగా అంచనాలకు తగినట్టుగా 5,61,240 (97.84 శాతం) ఎకరాల్లో ఈ పంటలు వేశారు. మొక్కజొన్న 5,21,206 ఎకరాలకు గాను 5,34,318 (102.52 శాతం) ఎకరాలలో సాగైంది. ఆహారేతర పంటలు 1,02,576 ఎకరాలు అంచనా వేయగా రెట్టింపునకు మించి 2,35,614 (229.70 శాతం) ఎకరాల్లో రైతులు దైంచా, పిల్లిపెసర, సన్ హెంప్, పారాగ్రాస్, మేత జోవార్‌లు సాగు చేశారు.

## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేయగలరా?



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా రాలేదు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై చిన్నగీత కూడా పడలేదు' అని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు.

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



**చత్తీస్‌గఢ్:** తమతో చర్చలు జరపాలన్న మావోయిస్టుల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని, లేకపోతే ఏరివేత తమ ముందున్న లక్ష్యమని కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విడతల వారీగా మావోయిస్టులు లొంగిపోతున్నారు. తాజాగా మరో 22 మంది మావోయిస్టులు లొంగిపోఆయరు. ఈరోజు(శుక్రవారం,. జూలై 11) నారాయణపూర్ ఎస్పీ ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన 22 మంది మాదోయిస్టుల్లో 8 మంది మహిళలున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 37 లక్షల రివార్డ్ ఉంది. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులు సరెండర్ అవుతున్నారు. గత నెలలో కొత్తగూడెం ఎస్పీ ముందు 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులున్నారు. గత ఏడు నెలల్లో 310కి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేతలు ఎక్కడున్నారు.. వారి కదలికలు ఎలా ఉన్నాయనే దానిపై పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం మానవ వనరులతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. ఈ క్రమాన అనేక మంది అగ్రనేతలకు సంబంధించిన జాడ తెలిసిన వెంటనే కూంబింగ్ మొదలుపెట్టారు. మావోలకు పట్టున్న ప్రాంతాల నుంచి వారిని బయటకు రప్పించేలా వ్యూహాత్మకంగా సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. భద్రతా దళాలకు ప్రతికూల పరిస్థితులు తక్కువగా ఉండే చోటుకు మావోలు వచ్చాక కూంబింగ్ తీవ్రతరం చేశారు. ఈ ఏడాది అగ్రనేతలు చనిపోయిన ఎదురుకాల్పుల్లో ఈ తరహా వ్యూహాలనే ఎక్కువగా అమలు చేసినట్టు సమాచారం. ఇదే మాదిరి మడావి హిడ్మా, బార్సే దేవా విషయంలోనూ పది రోజుల కిందట ఆపరేషన్ మొదలైనట్టు తెలుస్తోంది.

## భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలం



**భువనేశ్వర్:** భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే.. భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.

## హమాస్‌కు ఇది హనీమూన్ పీరియడ్..

## నెతన్యాహు స్ట్రాంగ్ వార్నింగ్



**టెలీ అవీవ్:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం విషయమై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణలో భాగంగా బందీల విడుదల సక్రమంగా జరగని పక్షంలో హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తాజాగా హమాస్ చెరలో ఉన్న బందీల కుటుంబ సభ్యులను కలిశారు. అనంతరం, నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ చెరలో ఉన్న బందీలను కచ్చితంగా తిరిగి తీసుకువస్తాం. తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలో సాధ్యమైనంత వరకు బందీలను విడిపిస్తాం. హమాస్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ఇంకా ముగియలేదు. తాత్కాలిక కాల్పుల విరమణ మా ప్రభుత్వ అంతిమ లక్ష్యాన్ని సాధించకుండా నిరోధించింది. ఇరాన్‌పై చారిత్రాత్మక విజయం తర్వాత హమాస్ విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాతో చర్చలు జరిపారు. అందులో భాగంగానే ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు అంగీకరించింది. చర్చల తర్వాత 60 రోజుల కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని తెలిపాం. గాజాలో పూర్తి నిరాయుధీకరణ, సైనికీకరణను తొలగించడం, బంధీలను విడుదల చేయడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. 60 రోజుల సమయంలో ఇవన్నీ జరిగితే ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేయదు. ఒకవేళ హమాస్ కనుక మళ్లీ కాల్పులు విరమణను ఉల్లంఘిస్తే.. ఈసారి ఇజ్రాయెల్ దాడులు మరింత బలంగా ఉంటాయి. హమాస్‌ను లేకుండా చేసి ఇజ్రాయెల్ భద్రతను పునరుద్ధరించే వరకు మేము ఆగము' అని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు చాలా గొప్ప విజయాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ యోధుల ధైర్యసాహసాల కు ధన్యవాదాలు. మేము హమాస్ సైనిక సామర్థ్యాలను చాలావరకు నిర్వీర్యం చేశాం. హమాస్ విషయంలో మేము దౌత్యం, సైనిక శక్తి కలయిక ద్వారా పనిచేయాలనుకుం టున్నాము. దౌత్యం పని చేయకపోతే సైనిక శక్తి తమ పని తాము చూసుకుంటుందని హెచ్చరించారు. ఏదో ఒక విధంగా ఇజ్రాయెల్ అనుకున్న లక్ష్యాన్ని చేరుతుందని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ప్రణాళికలుంటే జనాభా కూడా వరమే!

జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుని, చక్కని ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి.అలా చూస్తే అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ దేశం సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. జనాభా పెరుగుదల సమ స్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించ వచ్చు. జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్‌లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్ కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చిన ఆ దేశం జనాభా వన రులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది. భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే దేశంలో యువ జనాభా 65శాతం (35 ఏళ్లలోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థికవృద్ధికి దోహద పడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్‌పోర్ట్-ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ-నగర అసమానతలను తగ్గించవచ్చు.సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి అధిగమించవచ్చు.

# ప్లాస్టిక్ నుండి ప్రకృతి పరిరక్షణ వైపు పయనం




ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేయడంలో ముఖ్యమైన తేదీ జూలై 12. ఈ రోజును ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న సందేశం స్పష్టమైనది ు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి. ఈ దినోత్సవం ద్వారా మనం ప్రజలలో అవగాహన పెంపొందించాలి, పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాల వైపు వారి దృష్టిని మళ్లించాలి. ఇది కేవలం సంబరంగా గడిపే రోజే అయినప్పటికీ, దీని వెనుక ఉన్న సందేశం విశ్వ వ్యాప్తి చెందాల్సినదిగా ఉంది. ప్లాస్టిక్ సంచుల వల్ల ఏర్పడుతున్న అపారమైన పర్యావరణ నష్టాన్ని గుర్తుచేస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ఆధునిక జీవన శైలిలో వేగవంతమైన వినియోగదారుల సంస్కృతి పర్యావరణాన్ని ఆపద లోకి నెట్టిన తరుణంలో, ప్రతి చిన్న మార్పు గొప్ప మార్పును కలిగించ గలదని ఈ దినోత్సవం మనకు తెలియ జేస్తోంది. ప్లాస్టిక్ అనేది ఆవిష్క రణగా కనిపించినా, కాలక్రమంలో అది విధ్వంసకరంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 30 కోట్ల టన్నులకు పైగా ప్లాస్టిక్ తయారవుతోంది. అందులో సుమారు 50% ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడి పారేసే విధంగా ఉంటుంది. వీటిలో కేవలం 9 శాతం మాత్రమే రీసైకిల్ అవుతుండగా, మిగిలినవి నేలలో, సముద్రాలలో శాశ్వతంగా పేరుకు పోతున్నాయి. భారత దేశంలో ప్రతి ఏడాది సుమారు 34 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం ఉత్పత్తి అవుతోంది. ఇందులో దాదాపు 60 శాతం మాత్రమే సేకరించ బడుతుంది. మిగిలిన వాటిని వ్యవస్థాపితంగా నిర్వహించక పోవడం వల్ల అవి నేల, నీరు, గాలి తదితర మూలాలను కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ సంచులు సముద్ర జీవులకు మరణ ఘంటికలుగా మారాయి. ప్లాస్టిక్ తిన్న మత్స్యాలు, తాబేళ్లు, సముద్ర పక్షులు కోట్ల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉండే ప్రమాదం ఉన్నదని యూఎన్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్లాస్టిక్ మిగతా జీవజాలంతో పాటు మానవ ఆరోగ్యం పైనా కీడు చేస్తోంది. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించే కెమికల్స్ గాలి ద్వారా, నీటి ద్వారా మన శరీరం లోకి చేరి అనేక జీర్ణ, హార్మోనల్ సమస్యలకు దారి తీస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో పేపర్ సంచులు ప్రకృతి మిత్రంగా, సమాజానికి మేలు చేసే మార్గంగా అభివృద్ధి చెందుతున్నాయి. పేపర్ బ్యాగులు పూర్తిగా బయో డిగ్రేడబుల్, అంటే తక్కువ వ్యవధిలోనే మట్టిలో కలిసి పోతాయి. కొన్ని వారాల వ్యవధిలో అవి పూర్తిగా కరిగిపోయే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఇది ప్లాస్టిక్‌కు వేల రెట్లు మంచిదని చెప్పవచ్చు. పేపర్ బ్యాగులు పునర్వినియోగ పరచదగినవే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యంతో కూడుకున్నవిగా కూడా ఉన్నందున వనరుల దుర్వినియోగం నివారించవచ్చు. ఇవి పాత కాగితాలతో తయారయ్యే అవకాశం ఉండడం వల్ల చెట్ల నరికివేతను కూడా తక్కువ చేస్తుంది. పేపర్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం కలుగుతుంది. స్వయం సహాయక బృందాలు, గృహ పరిశ్రమలు, చిన్న తరహా సంస్థలు పేపర్ బ్యాగుల తయారీలో పాల్గొనడం ద్వారా ఉపాధిని పొందుతున్నాయి. ప్రత్యేకంగా గ్రామీణ మహిళలకు ఇది ఆదాయ మార్గంగా మారుతోంది. పేపర్ బ్యాగుల రంగం స్వయం ఉపాధికి అనువైనదిగా నిరూపిత మవుతోంది. ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించాయి. కానీ నిషేధం అమలులో ఖచ్చితత్వం ఉండాలి. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెరిగితేనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినియోగ దారులు దుకాణాలకు వెళ్తున్నప్పుడు తమతో పేపర్ బ్యాగులు లేదా జ్యూట్ సంచులు తీసుకెళ్లడం అలవాటుగా మార్చు కోవాలి. వ్యాపారులు కూడా పర్యావరణ హితం కోసం ప్రయత్నించి, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ సంచులనే అందించాలి. స్కూళ్లు, కాలేజీలు, సేవా సంస్థలు ఈ విషయంపై విద్యా సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణలో వ్యక్తిగత బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఒక్కరి మార్పే ప్రపంచం మారడానికి తొలి మెట్టు. ఒక పేపర్ బ్యాగ్ ఉపయోగించడం చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ అదే సంచి ఒక చేపను, ఒక చెట్టును, ఒక ఊపిరి తిత్తును కాపాడే పరిణామంగా మారవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమంటే నిషేధించే ప్రయత్నం కాదు. అది మన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకునే చైతన్య బద్ధమైన నిర్ణయం. ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం ప్రతి మనిషికీ ఒక ప్రశ్న వేస్తుంది – మనం భూమికి మిత్రులమా? లేక శత్రువులమా లేక ముప్పులమా? ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి పేపర్ బ్యాగ్‌ను స్వీకరించడం ద్వారా మనం ప్రకృతి పక్షంలో నిలబడి, భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించ గలమని ఈ దినోత్సవం స్పష్టంగా తెలియ జేస్తోంది.

## తెలుగు సాహిత్యానికి ఇరివెంటి ఎనలేని సేవలు

చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది" అనే ధ్యేయంతో 1963లో విజయ దశమి అక్టోబరు 27 నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సంస్థ "సమయపాలన మా క్రమశిక్షణ" నినాదంతో, సాహిత్య సభలను ఒక ప్రత్యేక ఒరవడి, శైలిలో నిర్వహించడం, అత్యధికస్థాయిలో సాహిత్య ప్రసంగాలను/ఉపన్యాసాలను పుస్తకరూపంలో తీసుకురావడం ద్వారా, సాహిత్యాసక్తపరులకు పఠనయోగం కల్పించడంలో అర్థ శతాబ్దకాలంగా, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న నేపథ్యంలో, అసామాన్య సేవలను అందించడం ప్రధాన ధ్యేయ లక్ష్యాలతో సంస్థ నిర్వహింప జేసుకోవడంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న సాహితీ సాంస్కృతిక సంస్థ. ఈ సాహితీ సంస్థకు స్థాపకులుగా, అధ్యక్షులుగా పనిచేశారు ఇరివెంటి కృష్ణమూర్తి. తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం కథకులలో ఇరివెంటి కృష్ణమూర్తి (1930 – 1989) ఒకరు. ఆయన 1966-67 నుండి ఆమరణాంతం యువభారతి అధ్యక్షులు. ఆయన చుట్టూరా చేరిన సాహిత్యాభిమానులు ఎందరో ఆయనతో స్ఫూర్తి పొందారు. ఎంతటి సమస్యనైనా అందరి అభిప్రాయాలూ సావకాశంగా విని చిరునవ్వుతో పరిష్కరించి క్రియాశీలురను చేయడం ఆయన ప్రతిభ. ఆయన మహబూబ్నగర్ జిల్లాలో 1930 జూలై 12న జన్మించారు. 'యువభారతి' సాహిత్య సంస్థను తీర్చిదిద్ది 20 ఏళ్లపాటు నిర్వహించారు. ఈ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారు. చిన్ననాడే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకెళ్లారు. కారాగార శిక్ష అనుభవించారు. కృష్ణమూర్తి సికింద్రాబాదులోని యువభారతి సాహిత్య, సాంస్కృతిక సంస్థకు 1968 నుంచి 20 ఏళ్లపాటు నిర్వహించారు. యువభారతి సంస్థకు అధ్యక్షుడిగా ఉండి తెలంగాణలో సాహిత్య వికాసానికి కృషి సల్పినారు. 1979 నుంచి 1985 వరకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, 1986 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యదర్శిగా ఉంటూ తెలుగు సాహిత్య లోకానికి ఎనలేని సేవలు చేశారు.

# విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి వినని వారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికి, మేథోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీ వలుడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 – జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళు హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలలో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా, బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఎ.లో ఉత్తీర్ణుడ య్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి



వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 – 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటిష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912-13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట 'అ'కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అధర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. "అ"కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత "ఆంధ్ర" సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించడం గమనార్హం.

# ప్రకృతి పచ్చదనమే ప్రాణకోటికి మూలాధారం






**శ్రీ చైతన్య పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**

**శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి.సతీష్**

**చౌటుప్పల్.జులై 11. ప్రభాత సూర్య :** పర్యావరణానికి ఆధునిక జీవన విధానం ఆటంకం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని,పర్యావరణాన్ని కాపాడడం కోసం చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో స్మార్ట్ లీవింగ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి టి.సతీష్ హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. నీరు, గాలి కాలుష్యం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లను పెంచాలని విద్యార్థులకు తెలిపారు. చిన్ననాటి నుండి విద్యార్థులు చెట్ల పెంపకంపై ఆసక్తిని కలిగి ఉండాలని సూచించారు. ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో ఆయన చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత బాన్స్, ఆర్ఐ వెంకటరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్లు రఘువంశి, కామేశ్వరి,ప్రీతి, అకాడమిక్ డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్ , ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మకు శాలివాహనుల తొలి బోనాలు



**చౌటుప్పల్.జులై 11. ప్రభాత సూర్య** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామ పరిధి, జాతీయ రహదారి పక్కన గల శ్రీశ్రీ అందోల్ మైసమ్మ బోనాల బ్రాహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మల్కాపూర్ లోని శాలివాహనులు మొదటి బోనాలను తీసి మొక్కు బడులు చెల్లించారు. మహిళలు అంగరంగ వైభవంగా బోనాలు తీసి అమ్మవారికీ మొక్కులు నెరవేర్చుకున్నారు.ఈ కార్యక్రమం లో శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటేష్, రామలిగేశ్వర దేవాలయం చైర్మన్ మల్కాజ్గిరి బాబు, మాజీ ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, గంగాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే మాడల్ నియోజకవర్గంగా కోడంగల్

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి**



**మద్దూర్, జూలై 11 ప్రభాతవార్త:** మద్దూర్. కొడంగల్ నియోజకవర్గ మును దేశంలోనే మాడల్ నియోజ కవర్గంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మద్దూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 3.51 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు,34 లక్షలతో సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిరుపతి రెడ్డి మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గములో ఇంజనీరింగ్ కళాశాల, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల, జూనియర్ కాలేజీలు, మంజూరు చేయడం జరిగిందనిరెండు డిగ్రీ కాలేజీలు, నూతన మండలాలకు కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లకు వేలాది కోట్లు మంజూరు చేయడం వల్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. మారుమూల గ్రామాలలో కూడా నేడు బీటీ రోడ్లు నిర్మించడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికార వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు మోమినాపురం నరసింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ సర్పంచ్ వంచర్ల రత్నమ్మ బాలయ్య. మాజీ ఉపసర్పంచ్ మన్నె బస్వరాజ యాదవ్, డిఇ విలోక్, నాయకులు వంచర్ల అవినాష్ కుమార్, ప్రభుదాసు,మైపాల్ రెడ్డి, హనుమంత్ గౌడ్, మజీద్, మహేందర్ యాదవ్, బిచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన కాంగ్రెస్

**మందుగల బాలకృష్ణ**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 11( ప్రభాత సూర్య)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగలను చేస్తామని మాట ఇచ్చి బీసీల ఆత్మ గౌరవం నిలబెట్టుకున్న పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగల బాలకృష్ణ అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి కేంద్రానికి పంపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి అలాగే మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దక్కిందని కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరంటోత్ శ్రీనివాస్ నాయక్,నయిమ్ షరీఫ్,రాచకొండ రమేష్ బాబు, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, రేవనపల్లి గోపాల్,చిలువేలు అంజయ్య, పెద్దగోని విష్ణు, వడ్డేపల్లి ముత్యాలు, వడ్డేపల్లి రాజయ్య, చిలువేరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కొండూరు గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల జండా దిమ్మల ముసుకు తీయని అధికారులు



**మర్రిగూడ(ప్రభాత సూర్య) జూలై 11** మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ లో ఎలక్షన్ కోడ్ అయిపోయిన తర్వాత జెండా దిమ్మల ముసుగు తీయని అధికారుల నిర్లక్ష్యం ఎన్నికలు అయిపోయి నెలలు గడుస్తున్న తెలుగుదేశం పార్టీ దిమ్మపై ముసుకు తొలగించక పోవడం అధికారుల నిర్లక్ష్యాయాన్ని నిర్ధర్శనం అని మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి చేయూత



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ లచ్చిరామ్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు ఆ విషయం తెలుసుకున్న చిన్ననాటి నుండి కలసి చదువుకున్న మిత్రులు 2006బి2007 పదవ తరగతి పూర్వ విద్యార్థి వల్లాముల సంతోష్ యాదవ్, బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా, 10000 వేల రూపాయలు నెల కు సరిపడా వంట సామాగ్రిని అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, ముత్తు, అజిలాపురం పుల్లయ్య, శంకర్, శ్రీశైలం, వెంకటేష్, గణేష్, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు

## ప్రాజెక్ట్ పనులు అడ్డగింత



**మర్రిగూడ (ప్రభాత సూర్య)** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లలో ముంపు గ్రామమైన చర్లగూడ గ్రామస్తులు ప్రాజెక్టు పనులను శుక్రవారం రోజున అడ్డుకున్నారు తమకు పూర్తి నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వల్లపు దాస్, కేశవులు, రామకోటి, బండ నరసింహ, వెంకటేష్ నిర్వహితులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో ఎకో క్లబ్ కార్యక్రమం



**ప్రభాత సూర్య: మర్రిగూడ** మర్రిగూడ మండలం దామర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున ఎకో క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దావత్ లచ్చిరామ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఎకో క్లబ్ అంటే పర్యావరణాన్ని పరిరక్షించి పచ్చదనాన్ని పెంపొందించే ఒక సమూహం అని దీనిని పర్యవరణ క్లబ్ లేదా హరిత బృందామని పిలుస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

## సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

**-సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి**



**చౌటుప్పల్. జులై 11. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 13 న జరిగే సీపీఐ చౌటుప్పల్ మండల 7 వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మహాసభ కు సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు.మండలంలోని ప్రజాసమస్యల పరిష్కారం కోసం,భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు ఈ మహాసభ దోహదపడుతుందని,పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో అభివృద్ధికి ప్రత్యేక కృషి

**నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**








**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులలో భాగంగా శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను, అదే విధంగా మధుబన్ కాలనీ మధుర నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను తోకల శ్రీనివాస్‌రెడ్డి జలమండలి, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానికుల విజ్ఞప్తి మేరకు బొంబే కాలనీలో పర్యటిస్తూ భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్ లైన్ దెబ్బతినడంతో రోడ్లపై ప్రవహిస్తుండడంతో విషయం పర్యటిస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తీవ్రంగా ఖండించారు. సమస్య చిన్నగా ఉన్నపుడే సమస్య పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మీ కంటికి కపించట్లేదా అని నిలదీశారు. వర్షాకాలాన్ని దృష్టి ఉంచుకొని పనులపై నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. కాలనీల బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులకు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సమస్యలు తలెత్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జలమండలి ఎస్‌బీ మేనేజర్ ప్రసాద్ రాంకీ రాకేష్, జవాన్ శేఖర్, పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్, మాజీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్, సంపత్, బబ్లూ, ఎల్వీ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, ఎన్నో శంకర్ రెడ్డి, భూపతిరెడ్డి, అంజి, ఉత్తం, కిషోర్, కొండల్, రమేష్ రెడ్డి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

**-తడి చెత్త పొడి చెత్త సేకరణపై అవగాహన**

**-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి**




**చౌటుప్పల్. జులై 11. ప్రభాత సూర్య:** పరిసరాల స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతని,తడి, పొడి చెత్తను విడివిడిగా కేటాయించి పారిశుధ్య నిర్వహణ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి అందజేయాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి అన్నారు.వందరోజుల కార్యక్రమంలో భాగంగా 14వ వార్డు కాటమయ్య కాలనీలో శుక్రవారం తడి చెత్త,పొడి చెత్తపై ప్రజలకు మున్సిపల్ కమిషనర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ నిర్మాణం సమస్యను, నీటి సమస్యను, పారిశుద్ధ్య సమస్యపై చర్చించారు.పారిశుధ్య, నీటి సమస్యలను 24 గంటలలో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయ సతీష్, సమ భావన సంఘాల ఆర్పీ సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్ ధనమ్మ, టీఎంసీ కవిత,ఈ ఈ రేణు కుమార్,బీసీ మల్లికార్జున్, పారిశుధ్య సిబ్బంది కాలనీ ప్రజలు పాల్గొనారు.

## హెూం కంపోస్టుపై అవగాహనను పెంపొందించుకోవాలి

**మాజీ కౌన్సిలర్ ఉషారాణి**



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** నార్సింగి పురపాలక సంఘంలోని ప్రజలు హెూం కంపోస్టుపై అవగాహనను పెంపొందించుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా 17వ వార్డులో హెూం కంపోస్టింగ్ గురించి వార్డు సభ్యులకు ఇంట్లో కంపోస్టు ఎలా తయారు చేయాలో వార్డు అధికారి మంజులకు మాజీ కౌన్సిలర్ ఉషారాణి వివరించారు. 17 వ వార్డులో ఉన్న మహిళా సభ్యులు తడి చెత్త, పొడి చెత్త గురించి, ఇంట్లో హెూమ్ కంపోస్టింగ్ చేసుకోవాల్సిందిగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి వివరించారు. మన పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి మంజుల, వార్డు ఆర్పి సోనీ, మహిళలు పాల్గొన్నారు.

## దేశాల పార్లమెంట్‌లలో మోడీ స్పీచ్

**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నమీబియా నుంచి ఢిల్లీ చేరుకున్నారు. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించారు ప్రధాని. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటించిన మోదీ.. మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పర్యటనలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు ఆయన. ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగించారు. తాజా పర్యటనలో నమీబియా, ట్రినిడాడ్, ఘనాలో ప్రసంగించారు ప్రధాని మోదీ. నమీబియా పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్నారు ప్రధాని మోదీ.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీనే ఆ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. అయితే దీనిపై భాజపా హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ నుంచి మాత్రం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్–టొబాగో, నమీబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పలు పురస్కారాలు అందుకున్నారు.దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది.

## కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కోహెడ :** శనిగరం గ్రామం లో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యత ీతో ఇళ్ళను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందిం చారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాటి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మి గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రబలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మిక్స్ వెజిటబుల్ కర్రీ, సాంబార్, గుడ్డు కు బదులు సాంబార్ మరియు గుడ్డు మాత్రమే పెట్టడంతో మిక్స్ వెజిటబుల్ కర్రీ వండలేదని ఆగ్రహం వ్యక్తం చేసి తగు చర్య కోసం డీఈఓ కు వివరాలు పంపించాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం పదవ తరగతిని సందర్శించి విద్యార్థులకు మాట్లాడారు. తెలుగు భాష బోధన జరుగుతుండడంతో విద్యార్థులతో పద్యాలు చెప్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేకమంది గొప్ప కవులు అనేక పద్యాలు రాశారని వాటిని కంఠస్థం చేసుకుని వాటి భావాలను అవగాహన చేసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని అదేవిధంగా ఆయా కవుల గొప్పతనాన్ని, దేశభక్తిని గుర్తుతెరిగి వారి స్ఫూర్తితో దేశ సేవకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, ఏడి ల్యాండ్ సర్వే వినయ్ కుమార్, కోహెడ తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో కిష్టయ్య, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

**సిద్దిపేట :** గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన

# ఒరిస్సా టు పూణే - వయా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ






**ఘరానా గంజాయి గ్యాంగ్ అరెస్ట్**

**రెండు కార్లు, 108 కిలోల గంజాయి స్వాధీనం.**

**దర్జాగా గంజాయి తరలిస్తున్న ఓ మహిళ మరో ఐదు మంది గ్యాంగ్ ఆట కట్టించిన పోలీసులు.**

**గండిపేట్ : సూర్య ప్రతినిధి** వారంతా పాత నిరస్తులే. ఒకరు తెలంగాణ రాష్ట్రంలో గంజాయి తరలిస్తూ పట్టుబడగా, మరో ఐదు మంది దోపిడీలు, దొంగతనాలు చేసి మహారాష్ట్ర పోలీసుల రికార్డుల్లో నేరస్తులుగా నమోదైన వారే. తాజాగా ఒరిస్సా నుంచి సేకరించిన గంజాయిని ఆంధ్రప్రదేశ్ విజయవాడ మీదుగా తెలంగాణలోకి ప్రవేశించి హైదరాబాద్ శివారు ఔటర్ రింగ్ రోడ్డు గుండా పూనె తరలిస్తూ సైబరాబాద్ పోలీసుల వలకు చిక్కారు. నిందితుల వద్ద నుంచి 15 లక్షల విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం రాజేంద్రనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలు... డీసీపీ చింతమనేని శ్రీనివాస్ కథనం ప్రకారం.... రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులకు ఔటర్ రింగ్ రోడ్డుపై గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందింది. దాంతో రాజేంద్రనగర్ లా అండ్ ఆర్డర్ పోలీసుల తో కలిసి ఔటర్ రింగ్ రోడ్డుపై వాహన తనిఖీలు ప్రారంభించారు. అదే సమయంలో ఒక షిఫ్ట్ డిజైర్ కారు, మారుతి ఇగ్నిస్ కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు కనిపించాయి. దాంతో రెండు కార్లతో పాటు వాటిలో ప్రయాణిస్తున్న పూనెకు చెందిన ప్రశాంత్ గణేష్ పసల్కర్ (29), లతా గణేష్ జాదవ్(40), సచిన్ దిలీప్ రణవారే (37), రోహన్ పాండురంగ పవార్, రాహుల్ బాబురావు దౌరే (28), గౌరవ్ మటకర్ (26) లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసులు విచారించగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న విధానాన్ని పూసకొచ్చినట్లు ఒప్పుకున్నారు. ఒరిస్సాలో అదే ప్రాంతానికి చెందిన పవన్ దీప్ అనే వ్యక్తి వద్ద కిలో 2500 రూపాయలకు గంజాయి కొనుగోలు చేసినట్లు పోలీసులకు చెప్పారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా రెండు కిలోలకి ఒకటి చొప్పున ప్యాక్ చేసి రెండు కార్లలో తరలిస్తున్నామ న్నారు. అలా తీసుకువెళ్లిన గంజాయిని పూణేలో కిలో 20వేల రూపాయలకు లేదా చిన్న చిన్న ప్యాకెట్లు చేసి మరింత ఎక్కువ ధరకు విక్రతలకు సప్లై చేస్తామని నిందితులు విచారణలో తెలిపారు. కాగా, ప్రధాన నిందితుడు ప్రశాంత్ గణేష్ పసల్కర్ పై సూర్యాపేట జిల్లా కోదాడ పోలీస్ స్టేషన్లో ఎన్.డి.పి.ఎస్.ఏ కేసు నమోదు అయింది. అలాగే పూణేలోని సస్వాద్ పోలీస్ స్టేషన్లో వివిధ నేరాల పాల్పడగా వివిధ సెక్షన్లలో నిందితుడు. మరో నిందితుడు సచిన్ దిలీప్ రణ వరి సస్వాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పాత నేరస్థుడు. రాహుల్ బాబురావు గౌరీ కూడా పూణే సతారా పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పాత నేరస్తుడు. గౌరవ్ నటేకర్ పై సస్వాద్ పోలీస్ స్టేషన్లో వివిధ కేసులు నమోదయి ఉన్నట్లు డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు. అయితే ఒరిస్సాలో వీరికి గంజాయి సప్లై చేసిన పవన్ దీప్ అలియాస్ జీవన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక్కొక్కటి రెండు కిలోల చొప్పున ఉన్న 108 కిలోల గంజాయి ప్యాకెట్లను, 6 సెల్ ఫోన్లు, రూ.9700 నగదు తో పాటు ఎంఎస్12 జెఎస్ - 0090 షిఫ్ట్ డిజైర్ కారు, ఎంఎస్12 యు డబ్ల్యూ-6242 ఇగ్నిస్ కారులు స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి వెల్లడించారు. నిందితులపై మాదకద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కి తరలించిన పోలీసులు, ఈ ముఠాలోని నెట్వర్క్ ని పూర్తిగా పట్టుకునే దిశగా రంగంలోకి దిగింది.

# బీసీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం చూపుతున్న చొరవ మరువలేనిది





**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

గండిపేట్, : సూర్య ప్రతినిధి బీసీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం చూపుతున్న చొరవ మరువలేనిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన మైలార్ దేవ్ పల్లిలోని తన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 42% బీసీ రిజర్వేషన్ లపై స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశంపై బీసీల హక్కుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీల పాత్ర అమోఘమైనదని వారి అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల అమలు తీరును సమీక్షించి అవసరమైతే వాటిని మరింత పటిష్టం చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి ఒక ఓసి బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటూ బీసీలపై ఎనలేని ప్రేమ చూపించారని ఆయన ముఖ్యమంత్రిని కొనియాడారు. అలాగే పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఒక బీసీ పీసీసీ ప్రెసిడెంట్ గా ఉండడం బీసీలందరికీ గర్వకారణమన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, నాయకులు ప్రేమ్ గౌడ్, అడికే అర్జున్, సరికొం డ వెంకటేష్, బొల్ల వెంకటేష్ నేత, గట్టయ్య, బాస శ్రీనివాస్ నేత, బండారి యాదగిరి నేత, శివ, గోపి పాల్గొన్నారు.

# సీబీఐటీలో ఫీజుల పెంపునకు ఓకే

**హైదరాబాద్ :** సాధారణంగా రాష్ట్రంలో ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ వృత్తివిద్య కళాశాలల్లో ఫీజులను మూడేళ్లకోసారి (బ్లాక్ పీరియడ్) సవరిస్తారు. టీఏఎఫ్‌ఆర్సీ ఆయా కాలేజీల ఆదాయ, వ్యయాల లెక్కలను పరిశీలించి కొత్త ఫీజులను ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. గత బ్లాక్ పీరియడ్ (2022–25) ముగిసింది. దీంతో 2025–26 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రావాల్సి ఉంది. దీనికి సంబంధించి టీఏఎఫ్‌ఆర్సీ కాలేజీల నుంచి ప్రతిపాదనలు తీసుకుని, ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. కానీ పెరిగిన ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. కాలేజీల ప్రతిపాదనలను పరిశీలించి, కొత్త ఫీజులను ఖరారు చేస్తామని చెబుతూ.. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ సిఫార్సుల మేరకు ఈ ఏడాదికి మాత్రం పాత ఫీజులను కొనసాగించాలని ఉన్నత విద్యాశాఖ జూన్ 30న జీవో 26ను జారీచేసింది. అయితే ఫీజులు పెంచకుంటే ఆర్థికంగా ఇబ్బంది ఎదురవుతుందని, టీఏఎఫ్‌ఆర్సీ నిర్ణయించిన మేరకు ఫీజుల వసూలుకు అనుమతించాలని కోరుతూ.. ఉన్నత విద్యా శాఖ జూన్ 30న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (ఊా) 26ను సవాలు చేస్తూ అఃమె దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించింది.ఫీజు పెంపుదల కోరుతూ గురువారం లంచ్ మోషన్‌గా అనేక ఇంజనీరింగ్ కళాశాలలు దాఖలు చేసిన మరో బ్యాచ్ పిటిషన్లలో, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం వరకు నిర్ణయం తీసుకోకుండా, కౌన్సెలింగ్ ప్రారంభమైన సమయానికి జిఓ జారీ చేయకుండా టిఎఎఫ్ఆర్సి, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రకమైన జాప్యం ప్రతి యేటా కొనసాగుతోందని, అందుకే కళాశాలలు, ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టుకు వెళుతున్నట్లు జస్టిస్ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడా, చిన్న దేశాలు కూడా ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉచిత విద్యను క్రమబద్ధమైన ప్రణాళికతో ఎలా అందిస్తున్నాయో మనం తెలుసుకోవాలన్నారు. గడువు వచ్చే వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోని విధంగా మన వ్యవస్థ అభివృద్ధి చెందిందని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు గురునానక్, గోకరాజు రంగరాజుతోపాటు 11 ఇతర కళాశాలలు ఊా 26 ను సవాలు చేస్తూ గురువారం లంచ్ మోషన్ పిటిషన్లను దాఖలు చేశాయి.ఈ కళాశాలలు డిసెంబర్ 2024 చివరి నాటికి తమ ప్రతిపాదనలను పంపినప్పటికీ, జూన్ 30 వరకు ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని జస్టిస్ లక్ష్మణ్ ప్రశ్నించారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని 15 మంది సభ్యుల ంఈఖీఅ ఇన్ని రోజులు ఏం చేస్తోందని న్యాయమూర్తి ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యాలు మౌనం వహించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకునేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోకపోవడాన్ని న్యాయమూర్తి ప్రశ్నించారు. చివరి నిమిషం వరకు వేచి ఉండి, ఫీజు పెంపు కోసం కౌన్సెలింగ్ సమయంలో అత్యవసరంగా లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేస్తూ హైకోర్టుకు వస్తున్నారు. ఫీజు పెంచాలా వద్దా అని తెలుసుకోవడం కోర్టు విధి కాదని న్యాయమూర్తి అన్నారు. కళాశాలల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్, కళాశాలలు డిసెంబర్ 2024లో ప్రతిపాదనను పంపాయని, మార్చిలో ఫీజు కమిటీని ఏర్పాటు చేశాయని వాదించారు. కమిటీ ప్రతిపాదనలను అంగీకరించిందని కూడా ఆయన వాదించారు. కోర్టు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నాటికి ంఈఖీఅ ప్రతిపాదనలు, కమిటీ సమావేశ వివరాలను అందించింది.రాష్ట్రం తరఫు ప్రత్యేక న్యాయవాది రాహుల్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ప్రభుత్వం పాత్ర ంఈఖీఅ ప్రతిపాదనలను ఆమోదించడమేనని అన్నారు. ఫీజును 70 నుంచి 80 శాతం పెంచడానికి కళాశాలలు ప్రతిపాదనలు పంపాయని, కొన్ని కళాశాలలు ప్రస్తుత ఫీజు కంటే రూ.1 లక్ష ఫీజు పెంచాలని కోరాయన్నారు. తద్వారా విద్యార్థులపై భారం పడుతుందని ఆయన అన్నారు. ఇరు వాదనలు విన్న ధర్మాసనం శుక్రవారంకి విచారణను కోర్టు వాయిదా వేసింది.



# ఉదయాన్నే టీ తాగుతున్నారా?



కొంతవరకు, మీరు సరైన సమయంలో, పరిమిత పరిమాణంలో టీ తాగితే.. శరీరానికి ఎటువంటి హాని ఉండదు.. కానీ మీరు ఉదయం ఖాళీ కడుపుతో టీ (ముఖ్యంగా పాలతో చేసిన చాయ్) తాగితే జాగ్రత్తగా ఉండండి. ఖాళీ కడుపుతో టీ తీసుకోవడం వల్ల.. ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుంది.. ఆకలిని తగ్గిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీరసం లేదా అలసటగా ఉన్నా.. తలనొప్పిగా ఉన్నా.. ఫ్రెండ్స్ నలుగురు కలిసి మాట్లాకుంటున్నా.. ఆఫీస్‌లో ఉన్నా.. బజారుకెళ్లినా.. ఇంకా బంధువుల ఇంటికి మనం వెళ్లినా.. లేదా చుట్టాలే మన ఇంటికొచ్చినా.. టీ (చాయ్) కచ్చితంగా ఉండాల్సిందే.. మనల్ని రిఫ్రెష్ చేసే టీ.. గురించి మనం ఎంత మట్లాడుకున్నా తక్కువే.. ఇలా.. భారతదేశంలో టీ లేకుండా రోజు ప్రారంభం అసంపూర్ణంగా పరిగణించబడుతుంది. చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక కప్పు టీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల మీ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఒకవేళ పరగడుపున టీ తాగితే.. ఏం జరుగుతుంది..? ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుందా? అంటే.. అవునని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఉదయాన్నే టీ తాగే ఈ అలవాటు జీర్ణక్రియ – పేగు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉదయం టీ మీ మానసిక స్థితిని రిఫ్రెష్ చేయవచ్చు.. కానీ ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది నెమ్మదిగా మీ జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాబట్టి, మీరు టీని ఇష్టపడితే, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఆనందించడానికి సరైన సమయంలో– సరైన మార్గంలో త్రాగడం మంచిది. ఢిల్లీలోని ఎయిమ్స్ లోని గ్యాస్ట్రోలజీ విభాగం డాక్టర్ అనన్య గుప్తా ఖాళీ కడుపుతో టీ తాగితే ఏం జరుగుతుందో వివరించారు. మీరు ఉదయాన్నే మేల్కొన్నప్పుడు, మీ కడుపు ఖాళీగా ఉంటుంది.. ఇది ఒక విధంగా మీరు ఉపవాసం ఉన్నట్లు.. ఈ సమయంలో, కడుపులో ఉండే గ్యాస్ట్రిక్ రసం అంటే ఆమ్లం ఇప్పటికే చురుకుగా ఉంటుంది. మీరు ఈ సమయంలో టీ (ముఖ్యంగా పాల టీ) తాగితే, అది కడుపు ఆమ్ల స్వభావాన్ని మరింత పెంచుతుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తుంది. టీలో ఉండే కెఫిన్ – టానిన్ కూడా జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. టానిన్ అనేది జీర్ణక్రియను నెమ్మదింపజేసే.. ఆకలిని అణచివేసే సమ్మేళనం. అందువల్ల, ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల కడుపులోని సహజ పొర దెబ్బతింటుంది.. ఇది తరువాత గ్యాస్ట్రిక్ సమస్యల అవకాశాలను పెంచుతుంది.

# మధుమేహానికి అద్భుత ఔషధం?



మధుమేహం నియంత్రణ కు సహజ మార్గాల వైపు మొగ్గు చూపే వారి కోసం నేరేడు గింజల పొడి ఒక పవర్ ఫుల్ ఆయుర్వేద పరిష్కారం. ఇది చక్కెర స్థాయిని సమతుల్యం చేయడమే కాదు.. ప్యాంక్రియాస్ పని తీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ప్రస్తుత రోజుల్లో మధుమేహం ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని ప్రభావితం చేస్తున్న ఒక పెద్ద ఆరోగ్య సమస్య. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర స్థాయిలను సురక్షితంగా నియంత్రించేందుకు ఆయుర్వేద పద్ధతులపై ఆసక్తి బాగా పెరుగుతోంది. అలాంటి సహజమైన పరిష్కారాలలో ఒకటి నేరేడు గింజల పొడి. ఇది మన ఇండియాలో శతాబ్దాలుగా వాడుకలో ఉన్న ఒక సాంప్రదాయ ఔషధ పదార్థం. నేరేడు గింజలలో జాంబోలిన్, జాంబోసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అందుకే ఇది మధుమేహంతో బాధపడేవారికి ఒక సహజమైన మద్దతుగా నిలుస్తోంది. నేరేడు గింజలలో ఉండే జాంబోలిన్ అనే పదార్థం మనం తీసుకున్న ఆహారంలో ఉన్న పిండి పదార్థాలను శరీరం చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని వల్ల భోజనం చేసిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించవచ్చు. ఇక జాంబోసిన్ ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరం ఇన్సులిన్‌కు మరింత సున్నితంగా స్పందించేలా చేయడమే కాకుండా.. ప్యాంక్రియాస్ ద్వారా సహజంగా ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. నేరేడు గింజల పొడిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కాలేయం, కిడ్నీలు వంటి ముఖ్యమైన అవయవాలను రక్షించడంలో తోడ్పడతాయి. మధుమేహం దీర్ఘకాలం ఉన్నవారిలో ఈ అవయవాలపై తరచుగా ఒత్తిడి పడుతుంది. ఇన్సులిన్‌కు శరీరం స్పందించేలా చేయడం.. ఇది గ్లూకోజ్ ను శరీరం కణాలలోకి సరిగ్గా గ్రహించుకునే విధంగా సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అన్నం లేదా ఇతర కార్బోహైడ్రేట్లు తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రించగలదు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్‌ను తయారు చేసే బీటా కణాలు తిరిగి బాగా పనిచేయడానికి నేరేడు గింజల పొడి సహాయపడగలదని నిపుణులు అంటున్నారు. దీని వల్ల ప్యాంక్రియాస్ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. నేరేడు గింజల పొడిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు.. కాలేయం, కిడ్నీలు వంటి ముఖ్యమైన అవయవాలను మధుమేహం వల్ల కలిగే నష్టం నుండి కాపాడటానికి సహాయపడతాయి. మధుమేహ సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం.. దీన్ని క్రమం తప్పకుండా వాడటం వల్ల నరాల బలహీనత, కంటి సమస్యలు, కిడ్నీ సమస్యలు వంటి మధుమేహం వల్ల వచ్చే తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. నేరేడు గింజల పొడిని సాధారణంగా రోజుకు 1 నుంచి 2 టీ స్పూన్లు తీసుకోవడం మంచిది. అయితే మీరు ఇప్పటికే డయాబెటిస్ కు మందులు వాడుతున్నట్లయితే.. తప్పకుండా వైద్యుడిని సంప్రదించి వారి సలహా మేరకు వాడాలి.

ఉదయం లేదా భోజనానికి ముందుగా గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. స్మూతీలు, పెరుగు, లేదా సలాడ్లలో కలిపి కూడా తీసుకోవచ్చు. చేదు రుచి ఇష్టం లేని వారికి క్యాప్సూల్స్ రూపంలో కూడా లభిస్తుంది. భోజనానికి ముందుగా తీసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది. కొన్ని ఆయుర్వేద పద్ధతులు ఖాళీ కడుపుతో తీసుకుంటే జీర్ణ శక్తి మెరుగుపడుతుందని సూచిస్తున్నాయి. నేరేడు గింజల పొడి సాధారణంగా సురక్షితమైనదే అయినప్పటికీ.. కొన్ని పరిస్థితులలో జాగ్రత్తలు అవసరం ఇన్సులిన్ లేదా ఇతర చక్కెర మందులతో కలిపి తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా తగ్గిపోవచ్చు. కొందరికి ఇది స్వల్ప జీర్ణ సమస్యలు లేదా మలబద్ధకానికి కారణం కావచ్చు. కొందరికి అలెర్జీ కూడా కలగవచ్చు. ఇది డయాబెటిస్ మందుల ప్రభావాన్ని మార్చే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్త అవసరం.గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు.. నేరేడు గింజల పొడిని వాడే ముందు తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కుంకుమ పువ్వు పాలు తాగితే ఎన్ని లాభాలో!



కుంకుమ పువ్వు పాలు తాగటం వల్ల జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చు అంటున్నారు. రాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. కుంకుమ పువ్వు చాలా ఖరీదైంది. ఇది రుచిలోనే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అద్భుతమైన ప్రయోజనాలు కలిగి ఉంటుంది. కుంకుమ పువ్వులో కేలరీలతో పాటు ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ సి, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగితే చాలా మంచిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కుంకుమ పువ్వు పాలతో శరీరానికి అంతర్గతంగా బలం చేకూరుతుందని చెబుతారు. కుంకుమ పువ్వు చర్మ సంరక్షణకు చాలా మంచిదని అంటున్నారు. కుంకుమ పువ్వు పాలు తాగటం వల్ల జలుబు దగ్గు సమస్య ఉంటే వేసవిలో కూడా కుంకుమ పాలు తాగవచ్చు. అయితే కుంకుమ పువ్వును ఎప్పుడూ చల్లనిపాలలోనే కలిపి తాగాలి. వేడి పాలలో కలిపి తాగితే ఎసిడిటీ సమస్య రావచ్చు అంటున్నారు. రాత్రి వేళ పాలు జీర్ణమవడం కష్టం. అందుకే ఉదయం వేళ తాగితే మంచిది. మీ శరీర స్వభావాన్ని బట్టి ఎప్పుడు తాగాలా నిర్ణయించుకోవచ్చు. చల్లని పాలలో కుంకుమ పువ్వు కలిపి తాగితే చర్మంపై నిగారింపు వస్తుంది. మెదడుకు కూడా చాలా మంచిది. తరచూ ఇలా కుంకుమ పువ్వు పాలు తీసుకోవటం వల్ల శరీరానికి చలువచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం వేడి పాలలో కుంకుమ పూలు కలిపి తాగితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అంటే వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కాస్త గోరువెచ్చగా, లేదంటే చల్లటి పాలలో కుంకుమ పువ్వు కలిపి తీసుకోవాలని చెబుతున్నారు.

# స్వీట్ కార్న్ తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



స్వీట్ కార్న్...స్వీట్ కార్న్ అనేది రుచికరమైన పోషకమైన మంచి స్నాక్ఐటమ్. కేవలం చిరుతిండి మాత్రమే కాదు దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. స్వీట్‌కార్న్ వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్‌కార్న్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్ కార్న్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. స్వీట్ కార్న్ లో బీటా కెరోటిన్, క్సాన్ థిన్స్, లూటైన్ వంటి యాంటీ యాక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. కంటి చూపును మెరుగుపరుస్తుంది. దీనిలో ఉండే విటమిన్ సి శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. స్వీట్ కార్న్ తినటం వల్ల మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. స్వీట్ కార్న్ లో ఫైటో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. స్వీట్ కార్న్ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కార్న్ లో ఉండే విటమిన్ బి12 అనీమియా తగ్గిస్తుంది. ఇది గర్భిణీలకు చాలా అవసరమైనది. అంతేకాదు.. కార్న్‌లోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఇది క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. స్వీట్‌కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి మూలకాలు మంచి మొత్తంలో ఉంటాయి. ఈ రెండు కెరోటినాయిడ్లు కళ్ళకు ముఖ్యమైనవి. రక్తంలో చక్కర స్థాయి అదుపులో ఉంచడానికి స్వీట్‌కార్న్ మంచిది. స్వీట్‌కార్న్ తినటం వల్ల ఇది డయాబెటిస్, ప్రీడయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. స్వీట్‌కార్న్‌లో ఉండే ఫినాలిక్ కాంపౌండ్ ఫెరూలిక్ యాసిడ్, బ్రెస్ట్ క్యాన్సర్ కు కారణమయ్యే ట్యూమర్స్ ను తగ్గించి బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ ను తగ్గిస్తుంది.

## 'సూపర్‌మ్యాన్' సినిమాకు సెన్సార్ కట్స్




సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం 'సూపర్‌మ్యాన్' సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య 'జోష్' సినిమాతో పాటు 'స్నేహగీతం' సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

## రీఎంట్రీ ఇస్తోన్న వడ్డే నవీన్ కాకపోతే ఓ ట్విస్ట్!



సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదిస్తే సరిపోదు, దాన్ని అలాగే కాపాడుకోగలిగాలి. లేదంటే ఏమాత్రం తేడా వచ్చినా వెండితెరపై కనిపించకుండా పోతారు. టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ విషయంలో ఇదే జరిగింది. ఒకప్పుడు ఎన్నో హిట్ సినిమాలు చేసిన ఇతడు చాలా కాలంగా తెలుగు తెరకు కనిపించకుండా పోయాడు. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు. ఆ తర్వాత వెండితెరపై కనిపించనేలేదు. 9 ఏళ్ల తర్వాత ఇతడు విలన్‌గా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. యాక్టింగ్ సంగతి పక్కనపెడితే నవీన్ నిర్మాతగా మారనున్నాడు. వడ్డే క్రియేషన్స్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు తెలుస్తోంది. నటుడిగా కమ్‌బ్యాక్ ఇస్తాడనుకుంటే ఇలా నిర్మాత అవతారం ఎత్తి ట్విస్ట్ ఇచ్చాడంటున్నారు అభిమానులు. ఏదేమైనా సినిమా ఇండస్ట్రీలో నవీన్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.

## పెళ్లి అంటేనే భయమేస్తోంది



ఇంటర్నెట్ డెస్క్: తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకుంటుంటారు నటి శ్రుతి హాసన్ మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. శ్రుతి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

**అది జీవితకాలపు బాధ్యత..**

"నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యత"

**తొలి విజయాన్ని ఇచ్చిన టాలీవుడ్..**

"పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలేనన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది"

**ఒకరితో ఒకరిని పోల్చలేం..**

"మా నాన్న రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం" అని శ్రుతి వివరించారు.

## ఓటీటీలోకి 'కలియుగం-2064'

ఇంటర్నెట్ డెస్క్: శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కలియుగం-2064' ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో రూపొందింది. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న విడుదలైంది. ఇప్పుడీ మూవీ సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. గతేడాది సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదేతరహాలో 'కలియుగం-2064'ను రూపొందించారు. గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాల్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించారు.



## బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు. టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.